



# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

మన దునియా

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 258 | ఏప్రిల్ 6 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు తక్షణ చర్యలు ఉండేనా!

- నకిలీ ధ్రువపత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాలు కొనసాగుతున్నాయా?
- అర్హతలేని వారికి ఉద్యోగాలు నిజాయితీకి నష్టం
- మధ్యవర్తులు, అధికారుల పాత్రపై అనుమానాలు
- వెంటనే సస్పెన్షన్ సమగ్ర విచారణ అవసరం
- నియామకాలలో పారదర్శకతకు పెద్ద సవాలు
- అక్రమాలపై కఠిన చర్యలే పరిష్కారం
- బాధ్యత లేని వ్యవస్థపై ప్రజల్లో ఆగ్రహం
- నిజమైన అర్హులకు న్యాయం ఎప్పుడు?

**మన దునియా,జయశంకర్ భూపాలపల్లి జిల్లా నిఘా టీం:ఏప్రిల్ 05**

మహిళా శిశు సంక్షేమ శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫేక్ సర్టిఫికెట్ల ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతున్న వ్యక్తులపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. అర్హతలేని వ్యక్తులు ప్రభుత్వ సేవల్లో కొనసాగడం పూర్తిగా చట్టవిరుద్ధం. కాబట్టి, అలాంటి వారిని తక్షణమే సస్పెండ్ చేసి, సమగ్ర విచారణ చేపట్టడం అత్యవసరం.

**కఠిన శాసనపరమైన చర్యలు తప్పనిసరి**

నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపైనే కాకుండా, వారికి సహకరించిన మధ్యవర్తులు, సంబంధిత అధికారులు మరియు బాధ్యులందరిపైనా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి చర్యలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు గట్టి అడ్డుకట్ట వేయవచ్చు.

ఉన్నతాధికారుల పాత్రపై సమగ్ర విచారణ




## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు... శంకుస్థాపన చేసిన సీజేఐ

రాజేంద్రనగర్‌లో తెలంగాణ హైకోర్టు జోన్--2 భవనానికి శంకుస్థాపన

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా కార్యక్రమం

ప్రజాస్వామ్యానికి ప్రతీకగా కొత్త భవనం నిలుస్తుందన్న సీఎం రేవంత్

2027 డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం




## పిక్చర్ అభీ బాకీ హై.. సొంత పార్టీ నేతలకు రాఘవ్ చద్దా స్ట్రాంగ్ కౌంటర్



ఆమ్ ఆద్మీ పార్టీలో (ఆప్) అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. తనపై సొంత పార్టీ నేతలు చేస్తున్న విమర్శలపై రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా తీవ్రంగా స్పందించారు. పంజాబ్ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడం లేదన్న ఆరోపణలను తిప్పికొడుతూ, తాను రాష్ట్రం కోసం పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ వీడియో క్లిప్‌ను పంచుకున్నారు. రాజ్యసభలో తాను

## మా వాడిని రక్షించాం.. అమెరికా సైనిక చరిత్రలోనే సాహసోపేతమైన రెస్క్యూ: ట్రంప్



ఇరాన్‌లో కూలిపోయిన అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్ ఫైటర్ జెట్‌లోని రెండో పైలట్‌ను కూడా విజయవంతంగా రక్షించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. అమెరికా సైనిక చరిత్రలోనే ఇది అత్యంత సాహసోపేతమైన సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్లలో ఒకటని ఆయన అభివర్ణించారు.దాదాపు రెండు రోజులుగా గల్లంతైన ఈ పైలట్‌ను శత్రు భూభాగంలో తీవ్ర పోరాటం అనంతరం గుర్తించి రక్షించినట్లు అంతకుముందు అల్ జజీరా కథనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ తన సోషల్

## కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు?.. తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు!

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి 'తెలంగాణ రాష్ట్ర సమితి' (టీఆర్ఎస్) పేరును పరిశీలిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. "పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను" అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది.కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ పార్టీ, 'భారత రాష్ట్ర సమితి'



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## మా వాడిని రక్షించాం.. అమెరికా సైనిక చరిత్రలోనే సాహసోపేతమైన రెస్క్యూ: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగాఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. "మా వాడిని రక్షించాం! అమెరికా సైన్యం అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్ నిర్వహించి, మన అధికారిని సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చింది. ఆయన సురక్షితంగా, క్షేమంగా ఉన్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాను" అని ట్రంప్ పోస్ట్ చేశారు."ఇరాన్‌లోని ప్రమాదకరమైన పర్వత ప్రాంతాల్లో శత్రువులు అతడిని వేటాడుతుండగా, గంటగంటకు వారు సమీపిస్తున్నా.. మా సైనికాధికారులు 24 గంటలూ అతడిని పర్యవేక్షిస్తూనే ఉన్నారు. నా ఆదేశాల మేరకు ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ఆయుధాలతో కూడిన డజన్ల కొద్దీ విమానాలను పంపి ఆయన్ను కాపాడాం. ఆయనకు గాయాలయ్యాయి. కానీ, త్వరలోనే కోలుకుంటారు" అని ట్రంప్ వివరించారు.కొన్ని రోజుల క్రితం జెట్ కూలిపోగా, ఒక పైలట్‌ను వెంటనే రక్షించారు. అయితే, రెండో పైలట్‌ను రెస్క్యూ ఆపరేషన్‌కు ప్రమాదం కలగకూడదనే ఉద్దేశంతో ఆ విషయాన్ని గోప్యంగా ఉంచినట్లు ట్రంప్ తెలిపారు. శత్రు భూభాగంలో ఇద్దరు పైలట్లను వేర్వేరుగా, సురక్షితంగా కాపాడటం సైనిక చరిత్రలో ఇదే మొదటిసారని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్‌లో ఒక్క అమెరికన్ సైనికుడికి కూడా హాని జరగలేదని, ఇది ఇరాన్ గగనతలంపై అమెరికా ఆధిపత్యాన్ని రుజువు చేస్తోందని పేర్కొన్నారు. మరోవైపు మధ్య ఇరాన్‌లోని కోగిలుయే అండ్ బోయర్-అహ్మద్ ప్రావిన్స్‌లో ఈ విమానం కూలిపోయినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. గల్లంతైన పైలట్ ఆచూకీ తెలిపిన వారికి ఇరాన్ ప్రభుత్వం 60,000 డాలర్ల రివార్డు కూడా ప్రకటించిన నేపథ్యంలో అమెరికా ఈ రెస్క్యూ ఆపరేషన్‌ను పూర్తి చేయడం గమనార్హం.

## పిక్చర్ అభీ బాకీ హై.. సొంత పార్టీ నేతలకు రాఘవ్ చద్దా స్ట్రాంగ్ కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

పంజాబ్ సమస్యలపై మాట్లాడుతున్న దృశ్యాలు ఆ వీడియోలో ఉన్నాయి."రాఘవ్ చద్దా పంజాబ్ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడంలో విఫలమయ్యారని వీడియోలు విడుదల చేయమని ఒత్తిడికి గురైన నాసహచరులకు ఇది ఒక చిన్న ట్రైలర్ మాత్రమే... పిక్చర్ అభీ బాకీ హై" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పంజాబ్ తనకు కేవలం చర్చనీయాంశం కాదని, అది తన ఇల్లు, విధి, మట్టి, ఆత్మ అని ఆయన ఉద్ఘాటించారు. ఇటీవల రాజ్యసభలో ఆప్ ఉప నేత పదవి నుంచి రాఘవ్ చద్దాను తొలగించిన తర్వాత ఈ వివాదం మొదలైంది. పార్టీలో కొందరు నేతలు ఆయనపై బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. దీనిపై చద్దా శనివారం స్పందిస్తూ, "నాపై మూడు ఆరోపణలు చేశారు. అందులో సున్నా శాతం నిజం ఉంది. నేను మౌనంగా ఉంటే, పదేపదే చెప్పే అబద్ధం కూడా నిజంలా అనిపిస్తుంది" అని పేర్కొన్నారు. తనపై ఒక పక్కా ప్రణాళిక ప్రకారం, పథకం ప్రకారం ప్రచారం జరుగుతోందని చద్దా ఆరోపించారు. "నాపై ఒకే రకమైన ప్రశ్నలు, ఒకే రకమైన ఆరోపణలు వస్తున్నాయి. ఇది యాదృచ్ఛికం కాదు, సమన్వయంతో చేస్తున్న దాడి" అని ఆయన ఒక వీడియో సందేశంలో తెలిపారు. ప్రతిపక్షాలు వాకౌట్ చేసినప్పుడు తాను మద్దతు ఇవ్వలేదన్న వాదనను కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. "ఇది పూర్తిగా పచ్చి అబద్ధం. పార్లమెంటు చుట్టూ సీసీటీవీ కెమెరాలు ఉన్నాయి. ఎవరైనా వాటిని తనిఖీ చేసి సమాధానం తెలుసుకోవచ్చు" అని ఆయన సవాల్ విసిరారు. తన పార్లమెంటరీ బాధ్యతలను విస్మరించారని పార్టీలోని ఒక వర్గం ఆరోపిస్తుండగా, తన దృష్టి మొత్తం పంజాబ్, దాని ప్రజల పైనే ఉందని, వారి సమస్యలను రాజ్యసభలో నిరంతరం ప్రస్తావిస్తూనే ఉంటానని చద్దా పునరుద్ఘాటించారు.

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్.. 100 ఎకరాల్లో టీజీఎస్ఆర్టీసీ ప్రణాళిక

హైదరాబాద్ నగర వ్యవస్థను ఆధునికీకరించే దిశగా టీజీఎస్ఆర్టీసీ కీలక అడుగు వేస్తోంది. జీడిమెట్ల సమీపంలోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ఈ టెర్మినల్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఇటీవలే టీజీఎస్ఆర్టీసీకి 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్థలంలో అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరు టెర్మినల్స్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగా సుమారు 30 ఎకరాలను అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల కోసం, మరో 20 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలు, షాపులతో కూడిన సిటీ బస్ టెర్మినల్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడి నుంచే నగరంలోని అన్ని ప్రాంతాలకు బస్సులు నడపనున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 10 ఎకరాల్లో ఎలక్ట్రిక్ బస్సు డిపో, 15 ఎకరాల విస్తీర్ణంలో ఈవీ బస్సుల కోసం ప్రత్యేక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ బృహత్ ప్రణాళిక పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే హైదరాబాద్ శివారు ప్రాంతం నుంచి నగర రవాణా వ్యవస్థ మరింత పటిష్టం కానుంది.




## కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు?.. తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు!

(మొదటి పేజీ తరువాయి)

(బీఆర్ఎస్)గా మారడంతో ప్రస్తుతం టీఆర్ఎస్ పేరు ఎవరైనా వాడుకోవచ్చని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తో పాటు టీఆర్ఎస్ పేరుతో ముడిపడిన భావోద్వేగాలను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, పార్టీ పేరు టీఆర్ఎస్ అయినా జెండాలో మాత్రం గులాబీ రంగు ఉండదని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల పునాదిపై నడుస్తుందని, 'బిహార్ సిద్ధాంతాలకు' తమ పార్టీలో చోటుండదని స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ జాగృతి బృందం ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద 'తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ' పేరుతో ప్రక్రియ ప్రారంభించింది.తమకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ అని కవిత ప్రకటించారు. అదే సమయంలో బీఆర్ఎస్‌ను 'ధనిక పార్టీ'గా ఆమె అభివర్ణించారు. పార్టీ ఆవిర్భావం రోజున అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, ఉద్యమకారులతో కలిసి వేదికను పంచుకుంటామని తెలిపారు. డీఎస్పీ విశారదన్ మహరాజ్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో సిద్దిపేట లేదా గజ్వేల్‌లో మహిళా రిజర్వేషన్లు అమలైతే అక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కవిత సూచనప్రాయంగా తెలిపారు. ఆడబిడ్డకు ఓటేయడం అనేది ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు.ఢిల్లీ మద్యం కేసు కొట్టివేతను ఉద్దేశిస్తూ.. "అదృష్టవంతుడిని ఎవరూ ఆపలేరు, ప్రకృతి నాకు సహకరిస్తోంది" అని ఆమె అన్నారు. భగవద్గీతలో ఉన్న నీతి ప్రకారం యుద్ధం చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు కష్టపడి పనిచేస్తారని, పార్టీ నిర్మాణంలో టీడీపీ చాలా బలంగా ఉంటుందని ప్రశంసించడం గమనార్హం.

## ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు తక్షణ చర్యలు ఉండేనా!

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల పాత్రను పూర్తిగా పరిశీలించాలి. నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక సహకారం ఉన్నట్లు తేలితే, వారిపైనా తగిన శిక్షలు విధించాలి.

**పారదర్శకత & బాధ్యత పెంపు అవసరం**

బాలరక్ష భవన్ వంటి కీలక సంస్థల నిర్వహణలో పారదర్శకత మరియు బాధ్యతను మరింత బలోపేతం చేయాలి. పర్యవేక్షణ వ్యవస్థను కట్టుదిట్టం చేసి, అక్రమాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

**నియామకాల్లో పారదర్శకత కీలకం**

ఉద్యోగ నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా కఠిన విధానాలు అమలు చేయాలి. అర్హులకే అవకాశాలు లభించేలా స్పష్టమైన ప్రమాణాలు పాటించాలి.

## నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, రాబోయే 100 రోజుల ప్రణాళికపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభ సూచికగా, సీఎం చంద్రబాబు రేపు (ఏప్రిల్ 6) తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికిలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**100 రోజుల కార్యాచరణ.. సాగునీటి సంఘాలకు కీలక బాధ్యతలు**

(మొదటి పేజీ తరువాయి)

నీటి భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులను భాగస్వాములను చేస్తూ వారికి కీలక బాధ్యతలు అప్పగించారు. "ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకోవాలి, ప్రతి బొట్టును సంరక్షించుకోవాలి, భూగర్భ జలాలను పెంచాలి" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేసి సాగునీటి సంఘాలకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. నీటి భద్రతను సాధిస్తే మిగిలిన అన్ని రంగాల్లో అభివృద్ధి దానంతట అదే సాధ్యమవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

**పక్కా ప్రణాళికతో పనులు.. జులై 14 డెడ్‌లైన్**

ఈ 100 రోజుల కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో అమలు చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన షెడ్యూల్‌ను ప్రకటించింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రణాళికను రూపొందించారు.

ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 వరకు: చేపట్టాల్సిన పనుల గుర్తింపు.

ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 20 వరకు: గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతుల మంజూరు.

ఏప్రిల్ 21 నుంచి జూలై 9 వరకు: క్షేత్రస్థాయిలో పనుల అమలు.

జూలై 10 నుంచి జూలై 14 వరకు: పూర్తి చేసిన పనులపై నివేదికల సమర్పణ.

ఈ షెడ్యూల్ ప్రకారం 'మిషన్ అప్రోచ్'తో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సీఎం అధికారులకు, సాగునీటి సంఘాల సభ్యులకు సూచించారు.

**అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో.. భూగర్భ జలాల పెంపే లక్ష్యం**

నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపులో అన్నమయ్య జిల్లా సాధించిన ప్రగతిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. 'జలధార' పేరుతో ఆ జిల్లాలో చేపట్టిన చర్యలు అద్భుత ఫలితాలనిచ్చాయని, స్థానిక జలవనరులను వినియోగించుకుని, చెరువులను నింపి భూగర్భ జలాలను గణనీయంగా పెంచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటున 8.7 మీటర్ల లోతున ఉన్న భూగర్భ జలాలను, కనీసం 1.5 మీటర్ల మేర పైకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. వేసవికి ముందు 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల లోతులోనే భూగర్భ జలాలు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.పూడికతీత నుంచి వాటర్ బడ్జెట్ వరకు.. చేయాల్సిన పనులివే ఈ 100 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫీడర్ ఛానెళ్లను శుభ్రం చేయడం, చెరువులు, కాల్వల్లో పూడిక తీయడం, గుర్రపు డెక్కను తొలగించడం వంటి పనులను వెంటనే చేపట్టాలన్నారు. దీనివల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, వరద ముంపును కూడా అరికట్టవచ్చని తెలిపారు. అవసరమైన చోట చెక్ డ్యాంలకు మరమ్మతులు చేయడం, కొత్త నిర్మాణాలు చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా, ప్రతి సాగునీటి సంఘం తమ పరిధిలో 'వాటర్ బడ్జెట్' తయారు చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యత, అవసరాలపై స్పష్టమైన అంచనాతో ముందుకు సాగాలన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని కోరారు.

**కరవు రహిత రాష్ట్రమే ధ్యేయం.. ప్రాజెక్టుల పూర్తిపై దృష్టి**

కొద్దిపాటి శ్రద్ధ పెడితే రాష్ట్రంలో నీటి సమస్యను అధిగమించి, కరవు రహిత రాష్ట్రంగా మార్చవచ్చని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందని అన్నారని, కానీ నేడు హార్టికల్చర్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలో ప్రారంభించిన హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులతో పాటు, నేడు పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించడమే ప్రభుత్వ సంకల్పమని పునరుద్ఘాటించారు. గతేడాది (2024 మే నుంచి 2025 మే వరకు) ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు 2.20 మీటర్ల మేర పెరిగాయని, అంటే సుమారు 200 టీఎంసీల నీటిని అదనంగా భూమిలో ఇంకించగలిగామని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ 100 రోజుల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



# తెలంగాణ లో డ్రైవింగ్ లైసెన్స్ కు కొత్త నిబంధనలు!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 05**

రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం డ్రైవింగ్ లైసెన్స్ జారీ విధానంలో కీలకమైన మార్పులు చేసింది. ఇప్పుడి వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే రెండు దశల విధానం అమలులో ఉండే ది. కానీ, ఇకపై మూడు దశల విధానం ద్వారా మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా గైడ్ లైన్స్‌ను రూపొందించారు. బాధ్య తాయుతమైన డ్రైవర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. మూడంచెల విధానం సుప్రింకోర్టు మార్గ దర్శకాలను అనుసరించి ఈ విధానాన్ని రూపొందించారు. ఈ కొత్త విధానం ప్రకారం, లెర్నర్ లైసెన్స్ కోసం ధరఖాస్తు చేసుకోవాలి అంటే మొదట అభ్యర్థులు ప్రభుత్వం నిర్వహించే ఆన్‌లైన్ రోడ్డు భద్రతా అవగాహన కోర్సును పూర్తిచేయాలి. ఈ కోర్సు మొత్తం మూడు గంటల పాటు ఉంటుంది. ఆరు మాడ్యూల్స్‌గా ఉంటుంది. ఇందులో ట్రాఫిక్ నిబం ధనలు, సురక్షిత డ్రైవింగ్ పద్ద తులు, ప్రమాదాల కారణాలు వంటి అంశాలను స్పష్టంగా వివరించనున్నారు. ఈ పద్ధతిలో ప్రత్యేకంగా వీడియోల ద్వారా అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశం. నిజ జీవితంలో జరిగిన రోడ్డు ప్రమాదాల దృశ్యాలను చూపిస్తూ డ్రైవర్లు చేస్తున్న పొరపాట్లను అర్ధమయ్యే లా వివరిస్తారు. చేస్తున్న తప్పులతో పాటు, అద్దాల వినియోగాన్ని కూడా తెలి యజేస్తారు. అంతేకాదు, ఓవర్‌టేకింగ్ చేసే సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు.రాత్రి డ్రైవింగ్ విధానం వంటి అంశాలు ఇందులో ఉంటాయి. యూనిక్ నంబ ర్ ఈ కోర్సు పూర్తయ్యాక అభ్యర్థులకు ఓ యూనిక్ సర్టిఫికేట్ నంబర్‌ను ఇస్తారు. ఈ నంబర్ ఉన్నవారికే ఎల్ఎల్ఆర్ కోసం అప్లై చేసుకుంటారు. దీన్నిబట్టి అభ్యర్థులు ఈ ఆన్‌లైన్ కోర్సు పూర్తి చేయకుండా లైసెన్స్ ప్రక్రియలో ముం దుకు వెళ్లడం అసాధ్యమని చెప్పాలి. అయితే, ఈ పరీక్షను ఇంటినుంచే కంప్యూటర్ ద్వారా లేదా గుర్తింపు పొందిన



డ్రైవింగ్ స్కూళ్లలో కూడా పరీక్షను రాయ వచ్చు. దళారీల ప్రభావం తగ్గి వ్యవస్థలో పార దర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నా రు. భారీ ప్రమాదాలు దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 1.7 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. అనుభవం లేని డ్రైవర్లు, ట్రాఫిక్ నిబంధనలు తెలియకపోవడం ఈ ప్రమాదాలకు కారణాలుగా మారుతున్నాయి. ప్రమాదాలను వీలైనంత వరకు తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, మూడంచెల విధానం అమలులోకి రావడంతో ఇక నుంచి లైసెన్స్ పొందడం కొంత మేర కఠినంగా మారినా, ప్రజల భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతున్నది. డ్రైవర్లు రోడ్డుపైకి రావడానికి ముందు సరైన అవగాహన కలిగి ఉండటం ముఖ్యమని ఈ కొత్త విధానం తెలియజేస్తోంది.

# ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా?

**మన దునియా,నిర్మల్ జిల్లా: ఎప్రిల్ 05**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఆదివారం మరోసారి వాయిదా పడింది. శనివారం జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు వాగ్వాదాంతో సమావేశం గందరగోళంగా మారడంతో అధికారులు చైర్మన్ ఎన్నికను వాయిదా వేశారు. చైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్లు మధ్య వాగ్యాదం చోటు చేసుకుంది..ఎన్నిక సందర్భంగా సమావేశంలో అధికారులు ఆల్ఫాబెటిక్ ఆర్డర్ ప్రకారం అంకం మౌనిక అనే బీజేపీ కౌన్సిలర్ పేరు పిలవగా, ఆమెకు మద్దతుగా ఏడుగురు కౌన్సిలర్లు చేతులెత్తారు. దీంతో మొదట కాంగ్రెస్ అభ్యర్థి చిన్నం సత్యం పేరు పిలవాలని పోడియం వద్ద ఉన్న అధికారుల మీదకి ఎమ్మెల్యే దూసుకెళ్లి, వారితో వాగ్వాదానికి దిగడంతో అధికారులు ఎన్నిక మరోసారి వాయిదా వేశారు.దీంతో సమావేశంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు ఆందోళనకు దిగి అధికారుల తీరును నిరసి స్తూ కార్యాలయంలోనే బైఠాయించి నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్




ఎమ్మెల్యే, అధికారుల తీరు దారుణంగా ఉందని అన్నారు.మున్సిపల్ కార్యాలయం లో నిరసన తెలుపుతున్న 8 వార్డ్ కౌన్సిలర్ బొప్పారపు సత్యవతి సొమ్మసిల్లి పడిపోయారు.

# రెండు రోజులు తెలంగాణలో వడగళ్ల వానలు!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 05**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇవాళ, రేపు వడగండ్ల వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది,ఎండల ప్రభావం ఉన్నా.. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.తెలంగాణలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. పగటి ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో 41 డిగ్రీల మార్క్ ను దాటే శాయి. శనివారం నల్గొండ జిల్లా మాడ్గులపల్లిలో అత్యధికంగా 41.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యా యి. 14 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా రికార్డు అయింది. హైదరాబాద్‌లోనూ ఎండలు దంచికొడుతు న్నాయి. 38.5 డిగ్రీల టెంపరేచర్ నమోదైంది. ఎండలతోపాటు ఉక్కపోత కూడా ఎక్కువైంది. అయితే, ఇదే సమయంలో వర్షాలు కూడా పడుతా యని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తొలి రెండు రోజులు ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆయి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆ తరువాత రెండు రోజు లకు దక్షిణ తెలంగాణ, తూర్పు



తెలంగాణ జిల్లాలకు ఐఎండీ అలర్ట్ జారీ చేసింది. బలమైన ఈదురుగాలులు, 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించింది. వడగండ్ల వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు పడే సమయంలో ఈదురుగాలులు వీచే సమయంలో సురక్షిత ప్రాంతాల్లోకి వెళ్లాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

# స్కూటీని కిలోమీటర్ ఈడ్చుకెళ్లిన డీసీఎం.. మహిళ మృతి...

**మన దునియా,మాదాపూర్: ఏప్రిల్ 05**

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో మైండ్ స్పేస్ సమీపంలో రాత్రి స్కూటీపై వెళ్తున్న దంపతులను డీసీఎం వాహనం ఢీకొట్టింది. ప్రమాదం తర్వాత డ్రైవర్ ఆగకుండా స్కూటీని కిలోమీటర్ మేర ఈడ్చుకెళ్లాడు. ఈ దుర్ఘటనలో ఆయేషా అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కేరళకు చెందిన ఈ దంపతులు మహేశ్వరం సమీపంలో నివసిస్తూ మలబార్ గోల్డ్‌లో పనిచేస్తున్నారు. ప్రమాదం తర్వాత డీసీఎం డ్రైవర్ పరారయ్యాడు. స్థానికులు క్లీనర్‌ను పట్టుకుని చితకబాదారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...




# సంగేం ఎస్సై వంశీకృష్ణ 'సేవలు' భేష్!

**ఎస్సై పిలుపు.. సర్పంచుల స్పందన**

**సంగెం, ఏప్రిల్05 ( మన దునియా):**




మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ప్రధాన రహదారుల వెంబడి ప్రయాణీకుల భద్రత కోసం సంగేం ఎస్సై వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు, పిచ్చి మొక్కల వల్ల వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గుర్తించిన ఆయన,స్థానిక సర్పంచులతో కలిసి ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎస్సై స్వయంగా పర్యవేక్షిస్తూ,రోడ్డు మలుపుల వద్ద అడ్డంకిగా ఉన్న కొమ్మలను,పొదలను జేసీబీలు మరియు కూలీల సహాయంతో తొలగింపజేశారు.పోలీసుల విజ్ఞప్తికి స్పందించి సర్పంచులు కూడా ఈ పనిలో భాగస్వాములు కావడం విశేషం.

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణీకులు..

రహదారుల శుభ్రత వల్ల ప్రమాదాలు తగ్గుతాయని,నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీసులు సామాజిక బాధ్యతగా ఇలాంటి పనులు చేయడం అభినందనీయమని మండల ప్రజలు,వాహనదారులు ఎస్సై వంశీకృష్ణ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు

# లింగ నిర్ధారణ చేయడం చట్టవిరుద్ధం

**లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మన దునియా,రామగుండం, ఏప్రిల్:05**




గర్భిణీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టవిరుద్ధమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. పీసీఎన్డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటి చట్టవిరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు చట్టబద్ధమైన నమోదు ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు. మొదటిసారి నేరం చేస్తే మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధిస్తారని తెలిపారు. పునరావృతం అయితే ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.50 వేల వరకు లేదా అంతకుమించి జరిమానా విధిస్తారని వివరించారు.సంబంధిత వైద్యులు, సిబ్బంది చట్టాన్ని ఉల్లంఘిస్తే వారి వైద్య అనుమతిపత్రాన్ని సస్పెండ్ చేయడం లేదా పూర్తిగా రద్దు చేస్తారని పేర్కొన్నారు.

# ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ పీఠం బిజెపి కైవసం

**మన దునియా,నిర్మల్ జిల్లా:ఏప్రిల్ 05**




నిర్మల్ జిల్లాలోని ఖానా పూర్ మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుంది అన్న ఉత్కంఠకు ఆదివారం తెరపడింది, ఖానాపూర్ మున్సిపాలిటీని బిఆర్ఎస్ మద్దతుతో బిజెపి కైవసం చేసుకుంది, మున్సిపల్ చైర్ పర్సన్ గా అంకం మౌనిక,ఎన్నికయ్యారు, వైస్ చైర్మన్ గా బీఆర్ఎస్ అభ్యర్థి మహమ్మద్ సోయల్, ఎన్నికయ్యారు. మొత్తం 12 వార్డులు ఉండగా.. బిఆర్ఎస్ నాలుగు బిజెపి నాలుగు కాంగ్రెస్ మూడు ఇండిపెండెంట్ 1 స్థానంలో గెలిచాయి, ఆనూన్యంగా టిఆర్ఎస్ బిజెపికి మద్దతు ఇవ్వడంతో ఖానాపూర్ చైర్మన్ పీఠం బిజెపి పార్టీకి దక్కింది.

# తండ్రిని చంపిన కొడుకులు?

**తండ్రి వివాహేతర సంబంధమే కారణం అంటున్న స్థానికులు**

**మన దునియా,భూపాలపల్లి జిల్లా:ఏప్రిల్ 05**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కన్న కొడుకులు తండ్రిని చంపిన ఘటన కలకలం రేపింది, రేగొండ మండలం రేపాక గ్రామంలో తండ్రి మరో మహిళతో వివేహేతర సంబంధం కొనసాగిస్తుండగా కన్న కొడుకులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కోపంతో రగిలిపోయిన కొడుకులు కన్న తండ్రి పై విచక్షణ రహితంగా ఇద్దరు కొడుకులు దాడి చేశారు. అంతేకాకుండా గొడ్డలితో దాడి చేయడంతో కుర్రే చేరాలు అనే 45 ఏళ్ల వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతనితోపాటు.. సంబంధం పెట్టుకున్న మహిళ పై కూడా దాడి చేయడంతో తీవ్ర గాయాలు కావడంతో వారిని ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ.. చేరాలు శనివారం రాత్రి మృతి చెందగా మహిళా చికిత్స పొందుతుంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మన దునియా,రామగుండం:ఏప్రిల్ 05**



రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు బాబూ జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, స్వరాజ్యం వచ్చిన తర్వాత ఆధునిక భారత నిర్మాణంలోనూ ఆయన స్ఫూర్తిదాయకమైన సేవలు అందించారని అన్నారు.గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడి, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్ర వేశారని తెలిపారు. జగ్జీవన్ రామ్ జీవితాంతం బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు.దేశ రక్షణ మంత్రిగా ఆయన వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని అన్నారు. మనమందరం కలిసి పనిచేసి సమాజం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని, మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యూనిఫాం సేవల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,బాబూ జగ్జీవన్ రామ్ గారు సాయుధ దళాలకు ప్రత్యేక గౌరవం ఇచ్చి దేశ రక్షణలో అందరినీ భాగస్వాములను చేశారని పేర్కొన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, ఆర్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క ప్రకటించిన 10,000 నష్టపరిహారం ఏమైంది

- **రాజేందర్ గౌడ్ సమాధానం చెప్పాలి మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దన్నపునేని కిరణ్ డిమాండ్**

**ఏటూరునాగారం ఏప్రిల్ 05: మన దునియా న్యూస్**




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా, రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని బి.ఆర్.ఎస్ నాయకులు, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దన్నపునేని కిరణ్ మండిపడ్డారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ బి.ఆర్.ఎస్ నాయకులపై విమర్శలు చేయడం మానుకుని, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు.గత సంవత్సరం కురిసిన వడగళ్ల వానలకు నియోజకవర్గ రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ఆ సమయంలో స్వయంగా మంత్రి సీతక్క పర్యటించి, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 10,000 రూపాయల చొప్పున నష్టపరిహారం అందిస్తామని బహిరంగంగా ప్రకటించారు. మరి ఆ ప్రకటించి ఇన్ని రోజులైనా, రైతులకు ఒక్క రూపాయి కూడా ఎందుకు అందలేదు రాజేందర్ గౌడ్ దీనికి ఏం సమాధానం చెబుతారు అని కిరణ్ నిలదీశారు. రైతులకు రావాల్సిన నష్టపరిహారం గురించి అడిగితే తప్పుడు ప్రచారాలని ముద్ర వేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. కేవలం పేపర్లలో ఫోటోల కోసం తాపత్రయ పడుతున్నది కాంగ్రెస్ నాయకులేనని, రైతుల కడుపు మంటను గుర్తించకుండా విర్రవీగడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా మంత్రి ఇచ్చిన హామీ మేరకు వడగళ్ల వాన నష్టపరిహారం ₹10,000 వెంటనే విడుదల చేయించాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటామని దన్నపునేని కిరణ్ హెచ్చరించారు.

## బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు.

**ఎమ్మార్పీఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో**

**ఏటూరునాగారం ఏప్రిల్ 05: మన దునియా న్యూస్**



ఏటూరునాగారం పట్టణంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ మాట్లాడుతూ భారతదేశంలో మొదటి తరం నాయకులలో బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు బీహార్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వాన్ని సుదీర్ఘంగా 40 సంవత్సరాల కాలం పాటు కార్మిక శాఖ మంత్రిగా ఇతర శాఖల పట్ల పనిచేసినటువంటి అనుభవం దళితుల ఆత్మగౌరంలో కార్మికుల చట్టాలపై పూర్తి అవగాహనతో పార్లమెంటు సాక్షిగా చట్టాలను చేస్తూ దేశంగా గర్వించే ఉన్నత పదవుల్లోనైనా ఈ దేశ ఉపప్రధాన మంత్రిగా అనేక సేవలు అందించి నవభారత నిర్మాణంలో తన వంతు పాత్ర పోషిస్తూ దళితుల పట్ల అణగారిన వర్గాల వివక్షత గురవుతున్న తరుణంలో వారికోసం నిరంతరం అంటరానితనాన్ని నిర్మూలిస్తూ ముందుకు సాగిన మహానేత అని వారు ఈ సందర్భంగా మాట్లాడారు ప్రధానంగా సమాజ హితం కోసం అందులో పీడత ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశ అత్యున్నతమైన అవార్డు భారతరత్న ఇచ్చి సత్కరించాలని ప్రజా సంఘాల వారు భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం ములుగు జిల్లా ఇన్చార్జి వాసంపల్లి సాంబశివరావు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లంజపల్లి నర్సయ్య మాదిగ మాదిగ జాగృతి మండల ఇన్చార్జి కర్నె రమేష్ గీకూరు భాగ్యమ్మ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎంపల్లి జాషువా మాదిగ పద్మశాలి సంఘం నాయకులు సంగెం గోపి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేపాక శ్రీరాములు వావిలాల రామ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# డా.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి

**యం ఎస్ పి జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఆధ్వర్యంలో**

**పస్రా ఏప్రిల్ 05: మన దునియా న్యూస్**

ఈ రోజు ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం పస్రాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పస్రా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి భూక్య సుమలత యం ఎస్ పి జాతీయ నేత ఇరుగుపైడి మాదిగ హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడుతూ సమతావాదీ, భారతదేశ మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహాయోధున్ని స్మరిస్తూ దేశ ప్రజలందరికీ ఎమ్మార్పియస్ పక్షాన జయంతి శుభాకాంక్షలు. దేశ స్వాతంత్ర్యం కోసం,సామాజిక సమానత్వం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం, అలుపెరుగని సమరం సాగించి అర్ధ శతాబ్దం పాటు పార్లమెంట్ సభ్యుడుగా ఉన్న రాజకీయ దూరందరుడు, ఓటమి ఎరుగని ధీరుడు డా. బాబు జగ్జీవన్ రామ్ నెహ్రూ కేబినెట్లోనే బెబి మినిస్టర్, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు, 30 ఏండ్ల కేబినెట్ మినిష్టర్ అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు, అట్టడుగు కులం అయినటువంటి మాదిగ జాతిలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక న్యాయ స్వాప్నికుడు మన బాబుజీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఇప్పటికీ భారతరత్న ప్రకటించకపోవడం తీవ్ర అన్యాయం. జగ్జీవన్ రామ్ సేవలను, ఆయన చరిత్రను, ఆయన కీర్తికి గౌరవం ఇవ్వకపోవడం దేశ కుల ఆదిపత్యానికి నిదర్శనమే మన్యశ్రీ మందకృష్ణ మాదిగ పక్షాన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు తక్షణమే భారతరత్న ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో యం యస్ పి జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ ఈ కార్యక్రమంలో మచ్చాపూర్ సర్పంచి



జంపాల ప్రభాకర్ బీసీ సంఘ జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పురుగుజు వెంకన్న యం ఎస్ ప్ ములుగు జిల్లా అధ్యక్షులు పేరాల బలరాం మాదిగ మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు ఎల్పీ రామ్ మాదిగ యం ఎస్ పి గోవిందరావుపేట మండల అధ్యక్షులు పసుల భద్రయ్య బిఆర్ఎస్ పార్టీ పసర గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వెంకటరెడ్డి ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు తోకల రాంబాబు మాదిగ ఎమ్మెస్ఎఫ్ ములుగు జిల్లా నాయకులు బొచ్చు అరవింద్ మాదిగ ఎమ్మార్పీఎస్ పస్రా గ్రామ కమిటీ అధ్యక్షులు సుంచు యాకోబు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల,నాయకులు వేల్పుల సాంబయ్య మాదిగ మంద పెల్లి నవీన్ మాదిగ భరత్ మాదిగ తొగరి నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు సామాజిక ఉద్యమాభి వందనాలతో పసుల భద్రయ్య మాదిగ యం ఎస్ పి మండల అధ్యక్షులు

# మంత్రి ఇలాకాలో దాహార్తి 32 కుటుంబాల కోసం 'అపర భగీరథుడిలా' కాకులమర్రి లక్ష్మణ్ బాబు!





**కొండాయి ఏప్రిల్ 05: మన దునియా న్యూస్**

కొండాయి కొత్తూరు మండలం ఏటూరునాగారం పదవిలో ఉన్నవారు ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తే.. పదవి లేని నాయకుడు ప్రజల కష్టాన్ని చూసి చలించి తన సొంత నిధులతో అండగా నిలిచారు. 2026 వేసవి ముంచుకొస్తున్న వేళ, కొండాయి కొత్తూరులోని 32 కుటుంబాల తాగునీటి కష్టాలను తీర్చి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తన ఉదారతను చాటుకున్నారు. అధికారంలో ఉండి కూడా చేయలేని గతంలో ఎమ్మెల్యే ఇప్పుడు మంత్రి సీతక్క గారు ఈ ప్రాంతం సాక్షాత్తు రాష్ట్ర మంత్రి సీతక్క నియోజకవర్గం. ఒక మంత్రిగా, అధికారంలో ఉండి అన్ని వనరులు కలిగి ఉన్నా. కనీసం ఒక బోరు వేయించి ఈ 32 కుటుంబాల దాహార్తిని తీర్చలేకపోయారు. ప్రజల కష్టాలను తీర్చాల్సిన బాధ్యత ఉన్నా, ఆమె వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంపై గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్న వారు మమ్మల్ని పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చూసి చలించి.. వెనుకాడకుండా సాయం లక్ష్మణ్ బాబు గారు గొప్పలు చెప్పుకునే వ్యక్తి కాదు. అధికారుల సంతకాల కోసం, ప్రభుత్వ నిధుల మంజూరు కోసం వేచి చూస్తూ కాలక్షేపం చేయకుండా ప్రజల కష్టాన్ని కళ్లారా చూసి చలించిపోయారు. వెంటనే తన సొంత డబ్బులతో బోరు బావిని తవ్వించారు. ఏ అధికారి కోసం ఆగకుండా వెంటనే మోటార్‌ను కూడా అమర్చి, గ్రామస్తుల తాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చారు. ప్రజల సాక్షిగా వేటింగ్ న్యూస్ ప్రతినిధి కథనంనేడు ఆ 32 కుటుంబాల వారు నీళ్లు పట్టుకుంటున్న ప్రతిసారీ లక్ష్మణ్ బాబును మనసారా దీవిస్తున్నారు. మంత్రి సీతక్క మాకు చేయలేకపోయినా, లక్ష్మణ్ బాబు మా కష్టాన్ని చూసి తట్టుకోలేక సొంత ఖర్చుతో ఆదుకున్నారు. ఆయనకు వేల వేల వందనాలు" అంటూ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ మార్పుకు, ప్రజల ఆనందానికి వేటింగ్ న్యూస్ ప్రతినిధి అక్షర రూపం ఇస్తూ రాస్తున్న సాక్ష్యం ఇది.

# నేడు హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 05**

హైదరాబాద్ నగరవాసు లకు ముఖ్యంగా జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో ప్రయాణించే వారికి ట్రాఫిక్ పోలీసులు కీలక సూచన లు జారీ చేశారు. కేబీఆర్ పార్క్ వద్ద చేపడుతున్న ఫ్లైఓవర్, అండర్ పాస్ నిర్మాణ పనుల నేపథ్యంలో ఈరోజు ఆదివారం ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ రద్దీని తగ్గించేందు కు పోలీసులు ప్రయోగాత్మ క వన్‌వే విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ ఆంక్షలు ఉంటాయి. ఈ రెండు గంటల ట్రయల్ రన్ ఫలితాల ఆధారంగా భవిష్యత్తులో శాశ్వత మళ్లింపులపై నిర్ణయం తీసుకోనున్నారు అధికారులు.

**ట్రాఫిక్ మళ్లింపులు!**

పంజాగుట్ట వైపు వెళ్లేవారు జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ లేదా కేబీఆర్ పార్క్ వైపు వెళ్లే వాహనదారులు ఎన్టీఆర్ భవనం వద్ద ఎడమవైపు నకు తిరగాలి. అక్కడ నుంచి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి, అగ్రసేన్ ఐలాండ్, ఓమేగా ఆసుపత్రి మీదుగా రోడ్ నెం.45 లేదా కేబుల్ బ్రిడ్జ్ వైపు వెళ్లాల్సి ఉంటుంది.

**యూసుఫ్‌గూడ,శ్రీనగర్ కాలనీ నుంచి వెళ్లే వారు:**

మాదాపూర్ లేదా జూబ్లీ హిల్స్ రోడ్ నెం.36 వైపు వెళ్లే వారు ఇందిరానగర్ గడ్డ రోడ్డు రోడ్ నెం.5 ద్వారా వెంకటగిరి జంక్షన్ చేరుకోవాలి. అక్కడ నుంచి డైమండ్ హౌస్, రోడ్ నెం.10 మీదుగా అల్-కజార్ జంక్షన్ వద్ద కుడివైపునకు తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు.



# జన్నారం అసెంబ్లీ నియోజకవర్గం కావాలని గ్రామాలలో రగులుతున్న ఉద్యమం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) ఏప్రిల్: 05.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్ పల్లి గ్రామ పంచాయతీలో గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారికి పూలమాల వేసి జన్నారం అసెంబ్లీ నియోజకవర్గం చేయాలని ఇక్కడి నుండే ప్రచారం మొదలు పెట్టడం జరిగిందని తెలంగాణ ఏవిదంగా పోరాటాలు చేసి సాధించామో అదేవిధంగా జన్నారం అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చెసే వరకు పెద్ద ఎత్తున ప్రతి పల్లె నుండి ఉద్యమాలు చేయాలని ఈ పోరాటంలో తమ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. కవ్వాల్ అంటే జన్నారం మండలంలో ఉందని అది ప్రపంచానికి తెలుసని కాని ప్రపంచానికి తెలిసినట్లు జన్నారం టైగర్ జోన్ ఏర్పడిన తర్వాత అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని భవిష్యత్ లో ఈ మండల ప్రజలను గోదావరి అవతలికి నెట్టి వేసిన ఆచార్యపోవాల్సిన అవసరం లేదని అన్నారు. జంతువుల మీద ఉన్న ప్రేమ మనుషుల మీద లేదని జంతువులలో పక్షులలో కులం మతం లేదని కాని మనసులలో దళిత ముసుకు ఆదివాసి ముసుకు తొడిగి ఎదిగే నాయకులను కుట్రలతో అణగదొక్కుతున్నారని అనగా తొక్కడానికి అనేక రహస్య మంతనాలు జరుపుకుంటున్నారని అందులో ఆ రొచ్చులో బడి మిగతా వారు కూడ బలి అవుతున్నారని అన్నారు. అలాంటి పరిస్థితి మన జన్నారం మండలంలో ఉందని ఒక సామెత అవ్వ అని పిలిస్తే ఎవ్వనికి పుట్టినవ్ బిడ్డ అన్నదాత ఆవిధంగా ఉంది మన జన్నారం గతంలో లక్షెట్టిపేట్ నియోజకవర్గంలో ఉంటే ఇప్పుడు ఖానాపూర్ నియోజకవర్గంలో ఉంది ఆ రోజుల్లో లక్షెట్టిపేట నియోజకవర్గం ను మంచిర్యాలలో కలిపితే ఎందుకు అడగలేదు ఆ ప్రాంత ప్రజలు అదే సమయంలో జన్నారం మండలంలో ఉన్న నాయకులు ప్రజలు ఎందుకు మేము ఖానాపూర్ నియోజకవర్గంలో ఉండాలి అని అడగలేదు



జన్నారం లో ఉన్న వారికి పదవులు డబ్బులు ముఖ్యం తప్ప ప్రజల సమస్యలు పట్టింపు లేదా ఒక పక్క సీరియస్ గా ఉద్యమాలు జరుగుతుంటే ఏ అక్కడ మీటింగ్ లేదు ఏమి లేదు అంత ఉత్తదే అని వచ్చే వారిని డైవర్ట్ చేస్తున్నారు ఆ రోజు తెలంగాణ లో ఉన్న కొంత మంది ఆంధ్రా నాయకుల కాళ్ళ దగ్గర వాళ్ళ మూతులు నాకే నాయకులు చేయబట్టి మన తెలంగాణ మనకు రాకుండ అంత సమయం పట్టింది ఇప్పుడు జన్నారం నియోజకవర్గం వద్దు అదే పాత నియోజకవర్గం కావలనడం ఎంత దరిద్రంలో ఉందో మన జన్నారం ప్రజలది నాయకులది మనకు అర్థమౌతుంది దీనిని ప్రజలందరూ గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పాజల్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు జునుగురు గణేష్ సి ఐ టి యు జిల్లా నాయకులు అంబటి లక్ష్మణ్ బీసీ సంఘం నాయకులు సాంబారి మల్లేష్ రాగి రవి బైకం సత్తయ్య నేతకాని సంఘం అధ్యక్షులు గంధం చిన్నులు ఉపాధ్యక్షులు జు లచ్చన్న దుర్గం రాజన్న తాళ్లపల్లి రాజేశ్వర్ మహేష్ జునుగురు గంగన్న సుదర్శన్ దుర్గం ప్రవీణ్ కామెర దినేష్ జాడి వెంకటేష్ యువజన సంఘం నాయకులు బోర్లకుంట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# డిసిసి ప్రెసిడెంట్ దంపతులను సన్మానించిన టి డబ్ల్యూ జేయు నేతలు...





**ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సమస్యలను అధిష్టానశీ దృష్టికి తీసుకెళ్లండి డిసిసి దంపతులతో టీ డబ్ల్యూ జె యు నేతల వినతి..**

**మన దునియా,జనగామ జిల్లా: ఏప్రిల్ 05**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ ను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం జనగామలోని వారి స్వగృహంలో.. డిసిసి అధ్యక్ష దంపతులను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తమ సమస్యలను తెలపాలని, అర్హులైన ప్రతి ట్రైబల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ మంజూరు చేసే విధంగా ప్రభుత్వానికి విన్నవించాలని నేతలు కోరారు. ఈ సందర్భంగా ధన్వంతి లక్ష్మీనారాయణ దంపతులు మాట్లాడుతూ... ట్రైబల్ జర్నలిస్టుల పక్షాన తమ ప్రభుత్వం అండగా ఉంటుందని.. సమస్యలను అధిష్టానశీ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. సోషల్ మీడియా, ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో ట్రైబల్ జర్నలిస్టులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. బాబు జగ్జీవన్ కు నివాళి ట్రైబల్ జర్నలిస్టులతో కలిసి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావుకు ధన్వంతి లక్ష్మీనారాయణ దంపతులు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 – జులై 6, 1986) పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి తేజావత్ భీముడు, కోశాధికారి గుగులోతు హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి దీరావత్ శ్రీను నాయక్, రాష్ట్ర నాయకులు గుగులోత్ దేవోజీ నాయక్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులుగుగులోత్ కళ్యాణి , తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల రవాణా..రూ. 30 లక్షల సరుకు సీజ్

**మన దునియా,కుత్బుల్లాపూర్: ఏప్రిల్ 05**


కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పెట్ బషీరాబాద్ వద్ద మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో, ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో నకిలీ పత్తి విత్తనాలను రవాణా చేస్తున్న బొలెరో వాహనాన్ని కుత్బుల్లాపూర్ ఎస్ఓటీ, మేడ్చల్ లా అండ్ ఆర్డర్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. కర్నూలు నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్న సుమారు రూ. 30 లక్షల విలువైన 3000 కేజీల నకిలీ విత్తనాలు, రూ. 8 లక్షల విలువైన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



# వేసవిలో జరభద్రం.. పెరుగుతున్న కోతులు, కుక్కల దాడులు!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 05**





వేసవి తాపానికి విలవిలలాడుతున్న మూగజీవాలు.. పెరిగిన దూకుడు.. అప్రమత్తంగా ఉండాలని నిపుణుల హెచ్చరిక!భానుడి భగభగలకు మనుషులే కాదు, మూగజీవాలు కూడా తల్లడిల్లిపోతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు అటు కోతుల్లో, ఇటు వీధి కుక్కల్లో విపరీతమైన మార్పులకు కారణమవుతున్నాయి. మునుపటి కంటే ఇప్పుడు ఇవి మరింత దూకుడుగా వ్యవహరిస్తూ, ప్రజలపై దాడులకు దిగుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు మరియు ఆరోగ్య నిపుణులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

**ముఖ్య కారణాలు ఇవే:**

అధిక ఉష్ణోగ్రతలు & చికాకు: తీవ్రమైన ఎండల వల్ల జంతువులలో అసౌకర్యం పెరిగి, విపరీతమైన చికాకు కలుగుతుంది. ఈ సమయంలో వాటి దరిదాపుల్లోకి ఎవరు వచ్చినా తమపై దాడికి వస్తున్నారనే భావనతో అవి ఎదురుదాడి చేస్తున్నాయి.

నిర్జలీకరణ: బయట నీటి వనరులు ఎండిపోవడంతో జంతువులకు తగినంత నీరు అందడం లేదు. డీహైడ్రేషన్ వల్ల అవి మరింత ఉద్రేకంగా మారి, క్రూరంగా ప్రవర్తిస్తున్నాయి.

మాతృత్వ రక్షణ: సాధారణంగా చాలా కుక్కలు వేసవి కాలంలోనే పిల్లలకు జన్మనిస్తాయి. ఈ సమయంలో తల్లి కుక్కలు తమ పిల్లలను కాపాడుకోవడానికి అత్యంత అప్రమత్తంగా ఉంటాయి. ఎవరైనా తెలియక వాటి దగ్గరకు వెళ్లినా, ప్రమాదంగా భావించి కరుస్తున్నాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

అనవసరంగా వెళ్లవద్దు: వీధి కుక్కలు, కోతులు గుంపులుగా ఉన్న చోటుకు వెళ్లకపోవడం ఉత్తమం.

పిల్లల పట్ల జాగ్రత్త:

చిన్న పిల్లలను ఒంటరిగా బయటకు పంపకూడదు, ముఖ్యంగా కుక్కపిల్లలు ఉన్న ప్రాంతాలకు వారిని వెళ్లనివ్వద్దు.

నీటి సౌకర్యం: మానవతా దృక్పథంతో ఇంటి బయట లేదా డాబాల పైన కుండల్లో నీటిని ఉంచండి. దీనివల్ల వాటి దాహం తీరి శాంతించే అవకాశం ఉంది.

కవ్వింపు చర్యలు వద్దు: ఎండలో నీరసించి ఉన్న జంతువులను రాళ్లతో కొట్టడం లేదా కర్రలతో బెదిరించడం వంటివి చేస్తే అవి మరింత ప్రమాదకరంగా మారుతాయి.ఒకవేళ పొరపాటున కుక్క లేదా కోతి కరిస్తే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా గాయాన్ని సబ్బుతో కడిగి, వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి యాంటీ-రేబిస్ ఇంజెక్షన్ తీసుకోవాలి. అప్రమత్తతే మనకు రక్షణ.

# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్.. 100 ఎకరాల్లో టీజీఎస్ఆర్టీసీ ప్రణాళిక

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 05**




హైదరాబాద్ నగర వ్యవస్థను ఆధునికీకరించే దిశగా టీజీఎస్ఆర్టీసీ కీలక అడుగు వేస్తోంది. జీడిమెట్ల సమీపంలోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ఈ టెర్మినల్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఇటీవలే టీజీఎస్ఆర్టీసీకి 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్థలంలో అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరు టెర్మినల్స్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగా సుమారు 30 ఎకరాలను అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల కోసం, మరో 20 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలు, షాపులతో కూడిన సిటీ బస్ టెర్మినల్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడి నుంచే నగరంలోని అన్ని ప్రాంతాలకు బస్సులు నడపనున్నారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 10 ఎకరాల్లో ఎలక్ట్రిక్ బస్సు డిపో, 15 ఎకరాల విస్తీర్ణంలో ఈవీ బస్సుల కోసం ప్రత్యేక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ బృహత్ ప్రణాళిక పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే హైదరాబాద్ శివారు ప్రాంతం నుంచి నగర రవాణా వ్యవస్థ మరింత పటిష్టం కానుంది.

## గాలివీడు: చెరువులో ఈతకు వెళ్లిన బాలుడు గల్లంతు

**మన దునియా,గాలివీడు,కొమ్మరపల్లి: ఏప్రిల్ 05**



గాలివీడు మండలంలోని కొమ్మరపల్లి పెద్ద చెరువులో ఈతకు వెళ్లిన ఓ బాలుడు ప్రమాదవశాత్తూ గల్లంతయ్యాడు. కొత్తకోటపల్లెకు చెందిన సుధాకర్ కుమారుడు రోహిత్ (14), తన ముగ్గురు స్నేహితులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం సరదాగా ఈతకు వెళ్లాడు నీటిలో ఈత కొడుతున్న సమయంలో రోహిత్ ఒక్కసారిగా లోతులోకి వెళ్లి గల్లంతయ్యాడు. భయపడిన మిగిలిన ముగ్గురు స్నేహితులు వెంటనే గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఇంకా బాలుడి ఆచూకీ లభ్యం కాలేదు. గాలింపు చర్యలు కొనసాగుతుండటంతో బాలుడి కుటుంబంలో తీవ్ర ఆందోళన నెలకొంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ తో బాధితుల వద్దకే వెళ్లి సత్వర న్యాయం.

**బాధితులు ఈ సేవను వినియోగించుకోవాలి.**

**జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 35 కేసులు నమోదు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా:ఏప్రిల్ 05**



బాధితులకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో మహబూబాబాద్ జిల్లా పోలీసులు అమలు చేస్తున్న "ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్" విధానం ద్వారా ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు అందుతున్నాయి.పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితుల్లో ఉన్న బాధితులు స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, పోలీసులు స్వయంగా ఘటన స్థలానికి లేదా బాధితుని వద్దకు వెళ్లి ఫిర్యాదు నమోదు చేయడం ఈ విధానం ప్రత్యేకత.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 35 ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విధానం వల్ల బాధితులకు తక్షణ న్యాయం అందడమే కాకుండా, పోలీస్ సేవలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందని అన్నారు.

ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేయగల ప్రధాన అంశాలు :

1. మహిళలు మరియు చిన్నారులపై నేరాలు
2. లైంగిక నేరాలు, అత్యాచారం తదితరాలు
3. ఎస్సీ / ఎస్టీ అఘాయిత్యాలు
4. ఆస్తి సంబంధిత నేరాలు (చోరీ, దోపిడీ)
5. వృద్ధులపై నేరాలు
6. ప్రత్యేక చట్టాల కింద కేసులు (డౌరీ, చైల్డ్ మ్యారేజ్, ర్యాగింగ్ మొదలైనవి)
7. పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితిలో ఉన్న బాధితులకు సంబంధించిన ఇతర నేరాలు

ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు మరియు దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని ఎస్పీ తెలిపారు. బాధితుని వద్దకే చేరుకుని ఫిర్యాదు నమోదు చేయడం ద్వారా సమయాన్ని ఆదా చేయడంతో పాటు, నేరాలపై వేగంగా చర్యలు తీసుకునే అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు."బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీస్ శాఖ లక్ష్యం. ప్రజలకు చేరువగా ఉండే పోలీసింగ్ ద్వారా వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాము," అని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు.మహబూబాబాద్ జిల్లా ప్రజలు ఈ సేవను వినియోగించుకుని నిర్భయంగా ముందుకు వచ్చి పోలీసులను సంప్రదించాలని ఎస్పీ కోరారు.

# ప్రేమ పేరుతో మోసం.. వివాహితపై సామూహిక అత్యాచారం

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 05**



తెలంగాణ : హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, పంజాగుట్ట పరిధిలో లవ్ జిహాద్ పేరుతో ఒక దారుణమైన మోసం వెలుగులోకి వచ్చింది. నవాజ్ అనే వ్యక్తి తాను హిందువునని నమ్మించి, ఒక యువతిని ప్రేమ పేరుతో లోబరుచుకున్నాడు. 2025 జూన్‌లో వీరి వివాహం జరిగింది. పెళ్లి రోజు రాత్రే, నవాజ్ తన స్నేహితులు, సోదరులతో కలిసి యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. మత్తుమందు కలిపిన పానీయం ఇచ్చి, స్పృహ కోల్పోయిన తర్వాత ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది

# సామాజిక యోధుడి జయంతి: శ్రీనివాస్



బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్. ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిగా వివక్షను ఎదుర్కొని ప్రశ్నించారు. 1934లో బీహార్లో భూకంపం సమయంలో సహాయక చర్యలు చేపట్టి గాంధీజీ మన్ననాలు పొందినారు. రాజకీయ నాయకునిగా ఎదిగి భారతదేశానికి ఉప ప్రధానిగా తన సేవలను అందించారు. వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో ఆహార కొరత ఏర్పడినప్పుడు రైతులకు నూతన వంగడాలను గిట్టుబాటు ధరలు కల్పించినారు. నూతన వంగడాలను ప్రోత్సహించి ఆహార కొరతను నియంత్రించుటకు తన సేవలను విస్తృత పరిచారు.అధిక దిగుబడిని ఇచ్చే వంగడాలకు ప్రోత్సహించారు. భారత్ పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా తన సేవలను భారతదేశానికి అందించారు. యుద్ధ సమయములో ఆయన రచించిన వివాలు భారతదేశ చరిత్రలో లిఖించదగినవి. ప్రజా ప్రతినిధిగా ప్రాతినిధ్యం వయస్సు దాదాపు 50 సంవత్సరాలు చట్టసభలో కొనసాగి ఆయన రికార్డ్ కలిగి ఉన్నారు. దేశం కోసం నిరంతరం సేవ అందించినందు గాను అతనికి భారతరత్న బిరుదులు ప్రభుత్వం అందించింది. సామాజిక న్యాయం కోసం ఆయన విశేషంగా కృషి చేసినారు. నేటి యువత రాజకీయాల్లో ఆయన అడుగుజాడల్లో నడిచి సామాజిక న్యాయం అందించడమే ఆయనకు నిజమైన నివాళులు అని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఏం శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

# ఎవరైతే మాకేంటి..!?






**తప్పు చేస్తే అగ్రరాజ్యమైనా సరే..**

**అమెరికాకు భారత హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ మాస్ వార్నింగ్!**

**మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 05**

భారత రక్షణ రంగంలో అత్యంత కీలకమైన 'తేజస్' యుద్ధ విమానాల ప్రాజెక్టుకు బ్రేకులు వేస్తున్న అమెరికా కంపెనీకి ఇండియా గట్టి షాక్ ఇచ్చింది.

**ఇంజిన్ల సరఫరాలో జాప్యం..**

ఇంజిన్ల సరఫరాలో జాప్యం చేస్తూ కాలయాపన చేస్తున్న జీఈ ఏరోస్పేస్ పై భారీ జరిమానా విధించాలని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంచలన నిర్ణయం తీసుకుంది. స్వదేశీ యుద్ధ విమానం తేజస్ ఏంకే 1ఏ కోసం కావాల్సిన ఇంజిన్ల సరఫరాలో జాప్యం చేసినందుకు ఆ కంపెనీపై భారీ జరిమానాలు విధించాలని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నిర్ణయించింది.

**కాంట్రాక్టు నిబంధనల ప్రకారం..,!**

ఆలస్యమైన ప్రతి ఇంజిన్‌కు నష్టపరిహారం వసూలు చేస్తామని తాజాగా హెచ్ ఏ ఎల్ సీఎండీ స్పష్టం చేశారు.

**అసలు ఒప్పందం ఏంటంటే..**

భారత వైమానిక దళం కోసం తయారు చేస్తున్న తేజస్ ఏంకే విమానాల్లో వాడేందుకు 99 ఎఫ్404-×చీ20 ఇంజిన్ల కోసం జీఈ ఏరోస్పేస్‌తో గతంలో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం.. 2024 నుంచి ఏటా 20కి పైగా ఇంజిన్లను డెలివరీ చేయాలి. కానీ ఇప్పటి వరకు కేవలం 6 ఇంజిన్లు మాత్రమే భారత్‌కు అందాయి. ఒప్పందం ప్రకారం ఏటా 20కి పైగా ఇంజిన్లను డెలివరీ చేయాల్సింది పోయి సప్లై చైన్ సమస్యలను జీఈ సాకుగా చూపుతుండటంతో భారత్ దానిని అంగీకరించడం లేదు. ఈ నేపథ్యంలో



రెండవ బ్యాచ్ కోసం మరో 113 ఇంజిన్ల కొరకు కుదిరిన 1 బిలియన్ డాలర్ల భారీ ఒప్పందంపై కూడా ఇంజిన్ల సరఫరాలో జాప్యం చేసినందుకు జరిమానా ప్రభావం పడనుందని సమాచారం.

**తేజస్ ప్రాజెక్టుపై తీవ్ర ప్రభావం..!**

ఇంజిన్ల కొరత కారణంగా రక్షణ శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తేజస్ ఎంకే1ఎ ప్రాజెక్ట్ దాదాపు రెండేళ్లు ఆలస్యమైంది. ఈ ప్రాజెక్ట్ కింద వాయుసేన మొత్తం 180 విమానాల కోసం ఆర్డర్ ఇచ్చింది. అయితే ప్రస్తుతం 18 విమానాలు సిద్ధంగా ఉన్నా, ఇంజిన్లు లేక వాటి అసెంబ్లీ నిలిచిపోయింది. ఐదు విమానాలు త్వరలో ఐఏఎఫ్ ఆమోదం పొందితే డెలివరీకి సిద్ధమవుతాయి. నిజానికి తేజస్ పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారవుతున్న విమానం. అయితే ఇంజిన్ల వంటి కీలక భాగాలు సకాలంలో అందకపోవడం వల్ల దేశ రక్షణ సన్నద్ధత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. విదేశీ కంపెనీల నిర్లక్ష్యాన్ని ఇకపై సహించబోమని, జరిమానాలు విధించడం ద్వారా అగ్రరాజ్య కంపెనీలపై ఒత్తిడి పెంచుతామని భారత్ స్పష్టమైన సందేశం పంపింది.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు





**మన దునియా,జయశంకర్ భూపాలపల్లి జిల్లా:ఏప్రిల్ 05**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపిఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు, సంఘసంస్కర్త, సామాజిక చైతన్యానికి ప్రతీక, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధన కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం దేశానికి శాశ్వత ప్రేరణగా నిలిచిందని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని, ఆయన ఆలోచనలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కొనియాడారు.అలాగే, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్,ఆర్ఐ అడ్మిన్ రత్నం,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# భీరమయ్య జాతరలో భారీగా నిలిచిన కంటైనర్ భక్తులకి అర్ధగంట సేపు ఇబ్బంది

**మన దునియా, వాజేడు: ఏప్రిల్ 5**



నేషనల్ హైవే 163 రోడ్డు కావడంతో బీరమయ్యే జాతర ప్రాణంగాంలో భారీ కంటైనర్ రోడ్డు సైడ్ అన్ని వెహికల్స్ ఉండడంతో భక్తులు అర్ధగంట సేపు వెహికల్స్ అన్నీ ఆగిపోయాయి దీన్ని దృష్టిలో పెట్టుకొని బీరమైన జాతరను గవర్నమెంట్ ఆధీనంలోకి తీసుకొని జాతరను ఇంకా డెవలప్ చేసి భక్తులకు అసౌకర్యంగా లేకుంట చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు దీనిలో భాగంగా ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు మంత్రి సీతక్క ఫారెస్ట్ శాఖ డెవలప్మెంట్ చైర్మన్ పోదెం వీరయ్య గారు వచ్చే సంవత్సరం గాను దృష్టిలో ఉంచుకొని గిరిజన సాంప్రదాయ జాతర అయినందున ముగ్గురు కూడా ఒకరు ఎమ్మెల్యే ఒకరు మంత్రి ఒకరు ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ కాబట్టి జతర ఎక్కువగా డెవలప్ చేయాలని ప్రజలు కోరుకుంటున్నాను



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ । సోమవారం । 6 । 2026


# ఇల్లంతకుంట శ్రీరామాలయంలో భక్తులకు ఇబ్బందులు

**టాయిలెట్లకు డబ్బులు వసూలు చేస్తున్నారంటూ భక్తుల ఆగ్రహం**

**మన దునియా ప్రతినిధి బచ్చల శ్రీకాంత్ కమలాపూర్**

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంటలోని ప్రసిద్ధి చెందిన ఇల్లంతకుంట శ్రీ సీతారాముల దేవస్థానం లో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భద్రాద్రి తరువాత రెండవ శ్రీరామ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన ఈ ఆలయానికి రోజూ భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. అయితే ఆలయ పరిసరాల్లో భక్తులకు అవసరమైన కనీస సదుపాయాలు సక్రమంగా లేకపోవడం వల్ల వారు అసౌకర్యానికి గురవుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**టాయిలెట్ వినియోగానికి డబ్బుల వసూళ్లు?**

ఆలయానికి వచ్చే భక్తులకు ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించడానికి డబ్బులు వసూలు చేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఉచితంగా అందించాల్సిన ఈ సౌకర్యానికి డబ్బులు డిమాండ్ చేయడం అన్యాయమని వారు అంటున్నారు. మహిళల నుంచీ కూడా వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు మహిళల నుంచి కూడా టాయిలెట్ వినియోగానికి డబ్బులు తీసుకుంటున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల పట్ల ఇలా వ్యవహరించడం సరికాదని వారు పేర్కొంటున్నారు.

**ఆలయ అధికారులపై ప్రశ్నలు**

ఈ డబ్బుల వసూళ్లు ఆలయ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయా




అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయ చైర్మన్ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలి,భక్తుల డిమాండ్ భక్తులకు తాగునీరు, విశ్రాంతి గదులు, ఉచిత టాయిలెట్ సౌకర్యాలు వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ఆలయ నిర్వాహకులపై ఉందని వారు పేర్కొన్నారు. టాయిలెట్ల వద్ద జరుగుతున్న డబ్బుల వసూళ్ల వ్యవహారంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తులు ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా బీరమైయ్య జాతర దేవాలయ కమిటీ మూడు గ్రామ పంచాయతీల సెక్రెటరీ సిబ్బంది సహకారంతో





**మన దునియా, వాజేడు: మార్చి5**



తెలంగాణలో చివర గ్రామపంచాయతీ తెలంగాణ మరియు చతిస్గడ్ బోర్డర్ లో వెలసిన (భీష్మ శంకరుడు )జనం వాడుక బీరుమయ అంటారు మూడు రాష్ట్రాల నడిబొడ్డులో ఉన్న ఈ జాతరను భక్తులు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరుపుకుంటారు దీనిలో భాగంగా భక్తులు ఎక్కువగా నమ్మే ఆచారం ఈ సంవత్సరం వచ్చి ఏమి కోరికలు కోరితే మోక్కితే అది తప్పక జరుగుతుంది భక్తుల ఆచారం కనుక ఈ జాతర గిరిజన ఆచారంగా జరుగుతూ ఉంటుంది భక్తులు ఏమి కోరిమోక్కితే అదే జరుగుతుంది మళ్లీ వచ్చే సంవత్సరం వచ్చి వాళ్ళ ముక్కు తీర్చుకుంటారు జాతర భక్తి సమూహంతో కళకళలాడింది జాతరలో చలువపందిరులు షాపులు మరియు దట్టమైన అడవి ప్రాంతమైన పక్కన గోదావరి భక్తులకు కనిపించే జాతర నాలుగు రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలు డాన్సులు పూజలతో మేకలు కోళ్లతో మొక్కులు చెల్లించుకుంటారు గ్రామంలో పూర్వం నుండి జరిగే బీరమయ జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తారు మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు



# లక్నో బౌలర్ల ధాటికి సన్‌రైజర్స్ విలవిల... టాపార్డర్ కుప్పకూలింది!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తడబడింది. సొంతగడ్డపై జరుగుతున్న ఈ మ్యాచ్‌లో లక్నో బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు సన్‌రైజర్స్ టాపార్డర్ కుప్పకూలింది. ఫలితంగా 8 ఓవర్లు ముగిసేసరికి కేవలం 29 పరుగులు మాత్రమే చేసి 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో టాస్ గెలిచిన లక్నో జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. కెప్టెన్ నిర్ణయం సరైందేనని నిరూపిస్తూ లక్నో బౌలర్లు ఆరంభం నుంచే వికెట్ల వేట కొనసాగించారు. స్టార్ పేసర్ మహమ్మద్ షమీ తన అద్భుత స్పెల్‌తో సన్‌రైజర్స్ బ్యాటింగ్ లైనప్‌ను కోలుకోలేని దెబ్బతీశాడు. ఓపెనర్లు అభిషేక్ శర్మ (0), ట్రావిస్ హెడ్ (7) ఇద్దరినీ షమీనే పెవిలియన్ చేర్చాడు.ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ ఇషాన్ కిషన్ (1) ప్రిన్స్ యాదవ్ బౌలింగ్‌లో, దూకుడుగా ఆడే ప్రయత్నం చేసిన లియామ్ లివింగ్‌స్టోన్ (14) దిగ్వేశ్ సింగ్ రాఠీ బౌలింగ్‌లో ఔటయ్యారు. దీంతో సన్‌రైజర్స్ కష్టాలు మరింత పెరిగాయి. వరుస వికెట్లతో స్కోరు బోర్డు నత్తనడకన సాగింది. ప్రస్తుతం క్రీజులో హెన్రిచ్ క్లాసెన్ (4), నితీశ్ కుమార్ రెడ్డి (2) ఉన్నారు. జట్టును ఆదుకుని గౌరవప్రదమైన స్కోరు అందించాల్సిన బాధ్యత వీరిపై ఉంది.



# కమలాపూర్‌లో బాబు జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకలు

**అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ**

**మన దునియా ప్రతినిధి బచ్చల శ్రీకాంత్ కమలాపూర్,**




హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో డా. బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహానేత బాబు జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమలాపూర్ బస్టాండ్ కూడలి వద్ద జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ఈ వేడుకలకు జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కోలుగూరి రాము నాయకత్వం వహించారు. కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన ప్రయాణికులు, గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం ఆశయాలు సమాజానికి మార్గదర్శకాలు అని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నేటి యువతరం నడవాలని పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం, పేదల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పుల్ల కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు మాట్ల రమేష్ (మాజీ వీఆ్రా), పుల్ల శోభన్ బాబు, కమలాపూర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, మాట్ల వెంకటేశ్వర్లు (మాజీ వీఆ్రజ), పోడేటి బిక్షపతి, వార్డు సభ్యులు పుల్ల శ్రీనివాస్, పుల్ల ఐలయ్య, మౌటం రమేష్, జన్ను స్వప్న బిక్షపతి, వీ౹ూ౹ా జిల్లా నాయకులు చిలువేరు సంపత్, బీసీ నాయకులు ఎలిమి మహాజన్, మండల ఇంచార్జ్ శనిగరపు రవీందర్, కమలాపూర్ ఎంప్లాయ్ యూనియన్ నాయకులు పుల్ల శంకర్, నాయకులు మాట్ల కుమారస్వామి (డీలర్), కోలుగూరి హరీష్, గుంపుల అశోక్, గంగారపు సునీల్, కొయ్యడ రమేష్, కొలుగూరి సాయి నవనీత్, మాట్ల అన్వేష్, మాట్ల వంశీ, గిన్నారపు సుందర్, మాట్ల రుషి నందన్ తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలకు గ్రామస్తులు, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైభవంగా డిప్యూటీ సీఎం బట్టి కుమారుడి వివాహ రిసెప్షన్

**మన దునియా, వాజేడు:మార్చి 5**

ప్రజాసంద్రమైన ఖమ్మం వైఎస్ఆర్ కాలనీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతుల కుమారుడు సూర్య విక్రమాదిత్య, సాక్షిల, వివాహ రిసెప్షన్ వేడుక ఆదివారం అశేష జన వాహిని మధ్య కనుల పండుగగా జరిగింది నగరంలోని గ్రీన్ హిల్స్ వైఎస్ఆర్ కాలనీ రోడ్ వేదికగా ఉదయం 10 గంటలనుండి ప్రారంభమైన ఈ శు భకార్యం సాయంత్రం వరకు అత్యంత వైభవంగా జరిగింది తమ అభిమాన నాయకుడు కుటుంబం వేడుకను సొంత ఇంటి పండుగగా భావించి కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలిరావడంతో ఖమ్మం నగరం జనసాంద్రంగా మారింది ఈ రిసెప్షన్ వేడుక ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు కార్పొరేషన్ చైర్మన్లు కలెక్టర్లు వివిధ ప్రభుత్వ శాఖలో ఉన్నత స్థాయి అధికారులు పోలీస్ ఉన్నత అధికారులు లు హాజరై నూతన వధూవరులను దీవించారు వీరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కీలక రాజకీయ నాయకులు ప్రముఖ మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు విచ్చేసి భట్టి విక్రమార్క కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు ఒకవైపు రాజకీయ గంభీరం మరోవైపు అధికారుల సమక్షంలో వేదిక స్థానం కళకళలాడింది లక్షమందికి పైగా అతిథులు పకడ్బందీ ఏర్పాట్లు ముందుగా అంచనా వేసినట్లు గాని సుమారు లక్ష మందికి పైగా జనం ఈ వేడుకలు ముఖ్యంగా మదిర నియోజక వర్గంలో ప్రతి పల్లె నుండి వచ్చిన అభిమానులు కోసం భారీ ఎత్తున భోజన వసతులు కల్పించారు ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టగా వేలాది వాహనాల పార్కింగ్ కోసం భారీ స్థలాలను కేటాయించారు ఇంతటి భారీ జన సంఘం ఉన్నప్పటికీ ఎక్కడ అసౌకర్యం కలగకుండా వాలంటీర్లు కార్యకర్తలు పర్యవేక్షించడం విశేషం ప్రజల కోసమే ఖమ్మం వేదికగా గత నెల మార్చి ఐదున హైదరాబాదులో వివాహం జరిగినప్పటికీ తనను రాజకీయంగా పెంచి పెద్ద చేసిన నియోజకవర్గ ప్రజలను మరియు స్థానిక అభిమానులను ఆశీస్సుల కోసమే ఈ కార్యక్రమాన్ని ఖమ్మంలో నిర్వహించారు మా కుటుంబ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను దీవించి విందును స్వీకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు అని బట్టి విక్రమార్క నందిని దంపతులు తెలిపారు సామాన్య కార్యకర్తల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ ఒకే వేదికపై పాలుపంచుకున్న ఈ వేడుక ఖమ్మం జిల్లాలో మార్పు రానిది గా నిలిచిపోయింది



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం




## 'రణబాలి'లో జయమ్మగా రష్మిక.. బర్త్‌డే వేళ అదిరిపోయే అప్‌డేట్!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ట్రీట్ ఇచ్చారు. ఆమె నటిస్తున్న పలు క్రేజీ ప్రాజెక్టుల నుంచి వరుస అప్‌డేట్లు వస్తుండగా, విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న 'రణబాలి' చిత్రం నుంచి వచ్చిన పోస్టర్, స్పెషల్ వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో రష్మిక పోషిస్తున్న 'జయమ్మ' పాత్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ చిత్ర బృందం ఒక ప్రత్యేకమైన పోస్టర్, మేకింగ్ వీడియోను విడుదల చేసింది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో 'రణబాలి' అనే భారీ పిరియాడిక్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత విజయ్, రష్మిక కాంబినేషన్‌లో వస్తున్న మూడో సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ మరోసారి ప్రేక్షకులను అలరించడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇప్పటికే 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' వంటి విభిన్నమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యన్, ఈసారి ఒక పవర్‌ఫుల్ పీరియాడిక్ కథతో రాబోతున్నారు. పుట్టినరోజున 'జయమ్మ'గా రష్మిక అప్‌డేట్ రావడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది.

## ప్రభాస్ 'ఫౌజీ' సినిమా సెట్స్ నుంచి ఫొటోలు లీక్.. షేర్ చేస్తే చర్యలు తప్పవన్న మేకర్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఫౌజీ'. ఈ సినిమా సెట్స్ నుంచి ప్రభాస్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలు తాజాగా లీక్ అయ్యాయి. సోషల్ మీడియాలో ఈ ఫొటోలు వైరల్ కావడంతో చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తీవ్రంగా స్పందించింది. వాటిని షేర్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించింది.గత రెండు రోజులుగా 'ఫౌజీ' సెట్స్ నుంచి తీసినవంటూ ప్రభాస్ ఫొటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. దీంతో ఇప్పటివరకు గోప్యంగా ఉంచిన ఆయన లుక్ బయటకు వచ్చింది. ఈ లీకులపై చిత్ర బృందం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించింది. "ఫౌజీ సెట్స్ నుంచి లీకైన చిత్రాలను కొన్ని అకౌంట్స్ ప్రచారం చేస్తున్నాయి. ఇది గట్టి హెచ్చరిక. ఇలాంటి కంటెంట్‌పై ఫిర్యాదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని పోస్ట్‌లో పేర్కొంది. తద్వారా ఆ ఫొటోలు నిజమైనవేనని పరోక్షంగా ధ్రువీకరించింది. తాము ఎంతో జాగ్రత్తగా నిర్మిస్తున్న సినిమాటిక్ అనుభవాన్ని ఇలాంటి లీకులు దెబ్బతీస్తున్నాయని, థియేటర్లలో అద్భుతమైన అనుభూతిని అందించేందుకు కష్టపడుతున్నామని నిర్మాతలు తెలిపారు. లీకైన కంటెంట్‌ను ఎవరూ షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. గతంలోనూ ఈ సినిమా సెట్స్ నుంచి కొన్ని ఫొటోలు బయటకు రావడం, అప్పుడు కూడా నిర్మాతలు హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. యుద్ధ నేపథ్యంలోని ఫిక్షనల్ హిస్టారికల్ లవ్‌స్టోరీగా 'ఫౌజీ' రూపుదిద్దుకుంటోంది. మైత్రీ మూవీ మేకర్స్, టీ సిరీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సరసన ఇమాన్ ఎస్మాయిల్ నటిస్తుండగా, జయప్రద, మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.






# హద్దులు దాటేంత పిచ్చి ప్రేమలో పడాలనుంది: మృణాల్ ఠాకూర్

'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్, తన ప్రేమ అభిప్రాయాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హద్దులు దాటేంత పిచ్చి ప్రేమలో పడాలనుందని, తన కోసం అన్ని సరిహద్దులు చెరిపేసే వ్యక్తి ఇంకా తన జీవితంలోకి రాలేదని ఆమె అన్నారు. అడివి శేష్‌తో కలిసి ఆమె నటిస్తున్న 'డెకాయిట్' సినిమా ప్రచార కార్యక్రమం ముంబైలో జరిగింది. అందులో భాగంగా మీడియా అడిగిన ప్రశ్నకు ఆమె ఈ విధంగా స్పందించారు."జీవితంలో అన్ని హద్దులు దాటేలా ప్రేమించే వ్యక్తి త్వరలోనే వస్తాడు. అప్పుడు ఏం జరుగుతుందో నేనే మీకు చెబుతాను" అంటూ ఆమె నవ్వుతూ సమాధానమిచ్చారు. షానీల్ డియో దర్శకత్వంలో సువిన్ ఎస్. సోమశేఖర్ నిర్మిస్తున్న 'డెకాయిట్' చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ ఈ వ్యాఖ్యలు చేశారు.మృణాల్ తన కెరీర్‌ను 'కుంకుమ్ భాగ్య' వంటి టెలివిజన్ సీరియళ్లతో ప్రారంభించారు. ఆ తర్వాత 'సూపర్ 30', 'జెర్సీ' వంటి హిందీ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, 'సీతారామం' చిత్రంలో ఆమె పోషించిన సీత పాత్రకు దేశవ్యాప్తంగా విశేష ప్రశంసలు దక్కాయి.ఇటీవల, నటుడు ధనుష్‌తో మృణాల్ డేటింగ్‌లో ఉన్నట్లు ఊహాగానాలు వస్తున్నాయి. ఓ కార్యక్రమంలో వీరిద్దరూ కలిసి కనిపించడంతో ఈ వార్తలు మరింత ఊపందుకున్నాయి. అయితే, ఈ రూమర్స్‌పై మృణాల్ గానీ, ధనుష్ గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com